ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 18.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. లక్ష రూపాయల వరకు ఉన్న రైతుల పంట రుణాల మాఫీ పథకంలో భాగంగా ప్రభుత్వం ఈరోజు సుమారు 6 వేల 98 కోట్ల రూపాయలను విడుదల చేసింది.
2. 2 లక్షల వరకు ఉన్న రైతుల పంట రుణాలను మాఫీ చేసేందుకు ప్రభుత్వం వచ్చే నెలాఖరుకల్లా 31 వేల కోట్ల రూపాయలు విడుదల చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
3. తెలంగాణ శాసనసభ ఈనెల 23 తేదీన , రాష్ట్ర శాసనమండలి 24వ తేదీ నుంచి సమావేశం కానున్నాయి.
4. నీట్ యూజి 2024 పరీక్ష మళ్లీ పకడ్బందిగా నిర్వహించడం ద్వారా ఆ పరీక్ష పవిత్రతను కాపాడాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

**CM:**

లక్ష రూపాయలకు ఉన్న రైతుల పంట రుణాల మాఫీ కోసం ప్రభుత్వం ఈరోజు 6 వేల 98 కోట్ల రూపాయలను విడుదల చేసింది. దీంతో 11 లక్షలకు పైగా రైతులు లబ్దిపొందారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం హైదరాబాద్ లో జరిగిన దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఈ రుణమాఫీ మూడు దశల్లో అమలు జరుగుతుందని, 31 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను ఈ రుణమాఫీ కోసం వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు డిక్లరేషన్ లో భాగంగా ఈ రుణమాఫీ చేపట్టినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే పంట రుణాల మాఫీ, రైతునేస్తం లాంటి

పథకాలను అమలు చేసి రాష్ట్రం దేశంలోనే ఒక రోల్ మోడల్ గా నిలిచిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు రైతు వేదికల నుంచి పాల్గొన్న రైతులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, రైతులు బాణాసంచ కాల్చి మిఠాయిలు పంచుకుని, సంబరాలు జరుగుపుకున్నారు.

**MSL**

**LOAN WAIVERS:**

2 లక్షల వరకు ఉన్న రైతుల పంట రుణాలను మాఫీ చేసేందుకు ప్రభుత్వం వచ్చే నెలాఖరుకల్లా 31 వేల కోట్ల రూపాయలు విడుదల చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. పంట రుణాల మాఫీ పథకంపై బ్యాంకర్లతో జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఈ నిధులను ప్రభుత్వం కేవలం పంట రుణాల మాఫీ కోసం మాత్రమే విడుదల చేసిందని చెప్పారు. ఈ మొత్తాలను రైతులు తీసుకున్న వేరే రుణాల ఖాతాలలో జమ చేసి రైతులకు ఇబ్బంది కలిగించవద్దని అన్నారు. తదుపరి విడతలో లక్షా యాభై వేల రూపాయల వరకు పంట రుణాల మాఫీ కోసం ఈనెలలోనే నిధులు విడుదల చేస్తామని తెలిపారు. 2 లక్షల రూపాయల వరకు పంట రుణాల మాఫీ నిధులు వచ్చే నెలలో విడుదల చేస్తామని చెప్పారు. 2 లక్షల కన్నా అధికంగా ఉన్న పంట రుణాల విషయంలో బ్యాంకర్లు సంబంధిత రైతుల నుంచి మిగతా మొత్తాన్ని వసూలు చేసుకోవాలని సూచించారు. దేశంలోనే ఇదొక చారిత్రాత్మక నిర్ణయంగా ఆయన పేర్కొన్నారు.

**MSL**

**ASSEMBLY SESSIONS:**

తెలంగాణ శాసనసభ ఈనెల  23 తేదీన , రాష్ట్ర శాసనమండలి  24వ తేదీ నుంచి సమావేశం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణ ఉభయ సభలను సమావేశ పరచాలని ఆదేశించారు. రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి నరసింహాచారి నోటిఫికేషన్ విడుదల

చేశారు. దాదాపు పది రోజుల పాటు సభ కొనసాగే అవకాశం ఉంది. కాగా , ఉభయ సభల బీఏసీ సమావేశం, సమావేశాల ఎజెండాను, సెషన్ వ్యవధిని నిర్ణయిస్తుంది.

MSL

**SHAH-NARCOTICS:**

న్యూఢిల్లీలో జరుగుతున్న 7వ అత్యున్నత స్థాయి నార్కో కో-ఆర్డినేషన్ సెంటర్ సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షత వహిస్తున్నారు. మన దేశంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణ, అక్రమ వినియోగానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలను సమన్వయ పరచడం, వారి ప్రయత్నాలకు మరింత బలోపేతం చేయడం ఈ సమావేశం లక్ష్యంగా ఉంది. మాదక ద్రవ్యాల వినియోగంపై పోరులో భాగంగా వాటి అక్రమ రవాణ విషయంలో ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంభిస్తోందని హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. 2047 నాటికి భారతదేశాన్ని మాదక ద్రవ్యాల రహిత దేశంగా తయారుచేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని హోం మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**మహిళా శక్తీ క్యాంటీన్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదిలాబాద్ జిల్లాలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన మహిళా శక్తీ క్యాంటీన్ ప్రారంభించనున్న సందర్భంగా ఈరోజు జిల్లా కలెక్టర్ రాజర్షి షా , జిల్లా ఎస్పీ గౌస్ ఆలం , ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా , అదనపు కలెక్టర్ శ్యామల దేవితో కలసి ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మొదటగా రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మహిళా శక్తి ద్వారా ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు

పిటిసి, ఆదిలాబాద్

**కాగజ్ నగర్ వన మహోత్సవం**

ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన మహోత్సవంలో సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు , ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్ , అదనపు కలెక్టర్ దీపక్ తివారి , మున్సిపల్ కమిషనర్ అంజయ్య పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు.

పిటిసి, ఆసిఫాబాద్ జిల్లా

**DSC:**
కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ నియామకాల కోసం **DSC** ఆన్ లైన్ పరీక్షలు ఆరంభమయ్యాయి. ఈ పరీక్షలు ఆగస్టు 5వ తేది వరకు జరుగుతాయి. 2 లక్షల 90 వేల మంది కంటే అధికంగా అభ్యర్థులు ఈ పరీక్ష కోసం నమోదు చేసుకున్నారు. 2017 తర్వాత ఇదే మొదటి పరీక్ష. సెషన్ కు 13 వేల మంది చొప్పున ప్రతి రోజు 26 వేల మంది ఈ పరీక్షకు హాజరవుతున్నారు. దీని కోసం పాఠశాల విద్యా శాఖ 14 జిల్లాల్లో 54 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది.

PN

**NEET-SC:**
నీట్ యూజి పరీక్ష మళ్లీ పకడ్బందిగా నిర్వహించడం ద్వారా ఆ పరీక్ష పవిత్రతను కాపాడాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ అధ్యక్షతతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం నీట్ యూజి 2024 పరీక్ష నిర్వాహణలో అవకతవతకలు జరిగాయనే ఆరోపణలతో దాఖలు చేసిన 40 పిటిషన్లను విచారించింది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరుపుతూ ఈ అంశం పలు తదనంతర సామాజిక పరిణామాలతో ముడిపడి ఉందని తెలిపారు. ఈ కేసుపై తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. కాగా, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని నీట్ యూజి 2024 పరీక్షా ఫలితాలు తమ వెబ్ సైట్ లో శనివారం 12 గంటల లోపు ఉంచాలని కోర్టు ఆదేశించింది.

**NSD**

**WEATHER:**

తెలంగాణలో రాబోయే మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తన రోజువారి నివేదికలో తెలిపింది. రాబోయే నాలుగు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలోని జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ఉరములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీయవచ్చునని తెలిపింది. తెలంగాణ అంతా నైరుతి రుతుపవనాల ప్రభావం సాధారణంగా ఉందని పేర్కొంది. గత 24 గంటల్లో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసిందని తెలిపింది.

PN

**COUNCIL:**

ఆదిలాబాద్ మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ జహీర్ రంజానిపై బిఆర్ఎస్, బిజెపి సభ్యులు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. గురువారం ఉదయం 11 గంటలకు ఆర్డీవో వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఓటింగ్ ప్రక్రియలో 25 మంది బిఆర్ఎస్ సభ్యులు, 9 మంది బిజెపి సభ్యులు అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. కాంగ్రెస్, AIMIM కు చెందిన సభ్యులు ఓటింగ్ లో పాల్గొనలేదు. దీంతో రంజాని వైస్ ఛైర్మన్ పదవిని కోల్పోయారు. కౌన్సిల్ లో 49 మంది సభ్యులు ఉండగా, సమావేశాన్ని నిర్వహించడానికి 34 మంది సభ్యులు ఫోరం ఉంది. అంతకుముందు బిఆర్ఎస్ అధినేత చంద్రశేఖరరావు అవిశ్వాస తీర్మానానికి ఓటు వేయాలని తమ పార్టీ కౌన్సిలర్లకు విప్ జారీ చేశారు.

PTC, ADB

**లంగర్ హౌస్**

ప్రభుత్వ పాఠశాలను మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లంగర్ హౌస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన

వాటర్ ట్యాంక్ , డ్రైనేజ్, ఎలక్ట్రికల్ పనులను , నల్లాలను ఓపెన్ చేసి నీరు సక్రమంగా వస్తున్నాయా లేదా అని పరిశీలించారు.

HYD-PTC

**రుణమాఫీ పథకం మెదక్ జిల్లా**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం మెదక్ జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు రైతు రుణ మాఫీ పై బ్యాంకు కంట్రోలర్స్ బ్యాంకు మేనేజర్ తో గూగుల్ మీట్ సమీక్ష నిర్వహించి జిల్లాలో ఉన్న రైతు రుణాల వివరాలు బ్యాంకుల వారీగా , వ్యవసాయ సహకార సంఘాల వారీగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

మెదక్, పి టి సి

**జనగామ రైతులకు రుణమాఫీ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ పథకాన్ని అర్హులైన రైతులు పొందేందుకు వ్యవసాయ శాఖ , బ్యాంక్ అధికారులు సమన్వయంతో సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు.

పిటిసి, జనగామ జిల్లా

**ఆసిఫాబాద్ - రుణమాఫీ**

రాష్ట్ర ప్రభుత్వం గురువారం లక్ష వరకు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేయడానికి నిర్ణయించుకున్న నేపథ్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో 15 మండలాల్లో 22,000 మంది లబ్ధిదారులు రుణమాఫీ లబ్ధి పొందనున్నారు.

పిటిసి, ఆసిఫాబాద్ జిల్లా

**రైళ్లు**

నారాయణాద్రి, విశాఖ, చెన్నై ఎక్స్ ప్రెస్ రైళ్లను ఈనెల 19వ తేదీ నుంచి తెలంగాణ లోని మిర్యాలగూడతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని నడికుడి , పిడుగురాళ్ల రైల్వే స్టేషన్లలో నిలపాలని (స్టాప్) రైల్వే అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

పిటిసి, నల్లగొండ జిల్లా

## ALL INDIA RADIO : HYDERABAD
## REGIONAL NEWS BULLETIN 18th JULY, 2024

**SDP : HR**

**PAGE NO: 01**

**ASSEMBLY SESSION:** Telangana Legislative Assembly will meet on 23rd of this month while state Legislative Council will meet from the following day onwards from 24th of this month. The state government will introduce a full-fledged budget for the current financial year. Governor CP Radhakrishna has summoned both the Houses to this effect. The Secretary to the state Legislature Narasimhachary issued a notification. The session may likely to go on for about ten days. However, the BAC meeting of both the houses will decide the agenda and the duration of the session. ------MSL 8

**LOAN WAIVERS:** Deputy Chief Minister Mallu Bhatti Vikarmarka said that State government will release 31,000 crore rupees by the end of next month to waive crop loans of farmers up to 2 lakh rupees. The government already released 6,000 crore rupees towards the waiver of crop loans of 11 lakh farmers to the tune of 1 lakh rupees each. Addressing a meeting of bankers on the crop loan waiver scheme, Bhatti Vikarmarka asked bankers to ensure that the funds released by the State government are used only for crop loan waivers. He told the bankers not to trouble farmers by depositing the amount against other loans. For another round of waiver of crop loans of up to 1.5 lakh rupees money will be released during the current month. The funds for waiver of crop loans of up to 2 lakh rupees will be released next month. In respect of farmers who have outstanding loans of above 2 lakh rupees, the Deputy Chief Minister asked bankers to speak to respective farmers for recovery of the excess amount. He also wanted bankers to provide loans to farmers for their future needs. He claimed that this was a historic decision for crop loan waiver in the country. He also directed the bankers that after crediting